ప్రజా విశ్వంభర

## వైశ్యరాజు జువెలర్స్ కు విచ్చేసిన శ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి



**విశ్వంభర, హైదరాబాద్ :** వైశ్యరాజు జువెలర్స్ ఫిబ్రవరి 22 ఆదివారం నాడు ఘనంగా చైతన్యపురి లో ప్రారంభించనున్నారు. శుక్రవారం నాడు వైశ్యరాజు జువెలర్స్ లో జరిగిన పూజ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వైశ్యరాజు జువెలర్స్ యాజమాన్యానికి వారి కుటుంబ సభ్యులకు చిన జీయర్ స్వామి వారు ఆశీర్వాదాలు అందజేశారు. ముందుగా వారికి పూర్ణకుంభం తో పండితుల వేద మంత్రాల మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారు జువెలర్స్ వ్యాపార రంగము మంచి స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్యరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూదాన్ పోచంపల్లి కి 30పడకల ఆసుపత్రికి కృషి చేస్తా: ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

### మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల పదవి స్వీకార మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే.



విశ్వంభర, భూదాన్ పోచంపల్లి: నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ల పదవి బాధ్యత స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు..ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజాపాలనతోనే పట్టణాల్లో,గ్రామాల్లో పూర్తిస్థాయి అభివృద్ధిజరుగుతుందని ఆయన తెలిపారు. ..పోచంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిలో ఇప్పటికే 49 కోట్ల రూపాయల నిధులతో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం చేపట్టామని..మున్సిపల్ ప్రజలకు 24 గంటల వైద్య సదుపాయం కోసం జిల్లా వైద్యాధికారులతో మాట్లాడి త్వరలో ఈ సమస్యపై శాసనసభలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని..అలాగే పోచంపల్లి పట్టణానికి ముప్పై పడకల ఆసుపత్రి మంజూరు చేయడానికి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.పోచంపల్లి పట్టణంలోని అన్ని గ్రామాలకు బస్సుల కొరత లేకుండా చేయడంతో పాటు.. ఇక్కడ గ్రామీణ యువతకు ఉద్యోగ కల్పన చేయడానికి కూడా కృషి చేస్తున్నామని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ నూతన చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, వాయిస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్, నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 22 నాడు ఉచిత కంటి వైద్య శిబిరం.





**విశ్వంభర, చండూర్ :** కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చండూరు మున్సిపాలిటీ, మండలంలోని అన్ని గ్రామాలలో నివసించే ప్రజలకు మరో మారు ఉచిత కంటి వైద్య శిబిరం ఫిబ్రవరి 22 ఆదివారం నాడు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం నాడు ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమవుతుందని 50 సంవత్సరాలు వయసు పైబడిన వారు విధిగా ఆధార్ కార్డు తో పాటు ఫోన్ నెంబర్ మరియు వారి వివరాలు అందించాలని, అలాగే కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం ఉన్న వారిని హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి తీసుకొచ్చేలా ఫౌండేషన్ చర్యలు తీసుకుంటుందని వారు అన్నారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com